

## మాజీ సీఎం కేసీఆర్ ఆశీర్వాదం

బోయిన్‌పల్లి మార్కెట్ యార్డు పాలక మండలి మాజీ డైరెక్టర్ మహంకాళి శర్విన్ తన పుట్టిన రోజు సందర్భంగా సోమవారం ఎర్రవెల్లిలోని వ్యవసాయ క్షేత్రంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌ను కలిసి ఆశీర్వాదం తీసుకున్నారు.– కంటోన్మెంట్



ప్రమాణ స్వీకారానికి

## ఆహ్వానం

ఈ నెల 20న ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం చేయనున్న నేపథ్యంలో రావాల్సింగా రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబును ఎమ్మెల్యే శ్రీ గణేష్ కోరారు. ఈ మేరకు సోమవారం ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబును కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్ మర్యాదపూర్వకంగా కలిశారు. దీంతో పాటు ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డిని కలిసిన శ్రీ గణేష్ తన ప్రమాణ స్వీకారానికి ఆహ్వానించారు. – కంటోన్మెంట్

## నోట్‌బుక్స్ పంపిణీ

కవాడిగూడ: ఫాదర్స్ డే సందర్భంగా రామకృష్ణ మఠంలో యోగానంద రఘుమహారాజు, నవభారత లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో లోయర్ ట్యాంక్‌బండ్‌లోని దోమలగూడ రామకృష్ణ మఠంలో బాలల సేవా విభాగంలో ఏర్పాటు చేసిన నాన్నపై డ్రాయింగ్, వ్యాసరచన పోటీల్లో రాణించిన విద్యార్థులకు సోమవారం నోట్ పుస్తకాలు పంపిణీ చేశారు.



బక్రీద్‌ను పురస్కరించుకొని సికింద్రాబాద్ చిలకలగూడ ఈద్గాలో సామూహిక ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు

# త్యాగానికి ప్రతీక..బక్రీద్

బొల్లారం,జూన్ 17: బొల్లారం/అమీర్‌పేట్/బన్సీలాల్‌పేట్, జూన్ 17: బక్రీద్ పర్వదినాన్ని పురస్కరించుకొని ఒకటో వార్డు,మూడో వార్డు బోయిన్‌పల్లి,బాలంరాయిలో సోమ వారం బక్రీద్ వేడుకలు ఘనంగా జరిగాయి.ఈ సందర్భంగా ముస్లిం సోదరులు పలు మజీద్‌ల వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేశారు.

### మూడో వార్డు పరిధిలో...

బక్రీద్ పర్వదినం సందర్భంగా కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్ మూడో వార్డులో ముస్లిం సోదరులకు బక్రీద్ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వహబ్, నయామ్, తోఫిక్,రఫీక్,షమ్మీ,నాజర్,నరేష్,వినోద్ తదితరులు పాల్గొన్నారు.

### ఈద్గా అలీ ఖదర్‌లో..

అమీర్‌పేట్: బక్రీద్‌ను పురస్కరించుకొని ముస్లిం సోదరులు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా జామా మసీదు జాఫ్రి సనత్‌నగర్ అధ్యక్షుడు సయ్యద్ నుమానుద్దీన్ ఆధ్వర్యంలో ఈద్గా అలీ ఖదర్‌లో ప్రత్యేక ప్రార్థనలు జరిగాయి. ఈ ప్రార్థనలకు జామియా నిజామియా నుంచే ఫిరోజ్‌ఖాన్ ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈ ప్రార్థనల్లో ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

### బోయిగూడలో బక్రీద్ పర్వదినం


బన్సీలాల్‌పేట్ : బక్రీద్ పర్వదినం సందర్భంగా న్యూబోయిగూడలోని మసీద్–ఎ–ఖుబా వద్ద ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ప్రార్థనల అనంతరం మసీదు కమిటీ అధ్యక్షుడు మహ్మద్ జిలానీ సాబ్‌కు బీఆర్ఎస్ నాయకులు కే.లక్ష్మిపతి, మహ్మద్ అబ్బాస్, జాఫర్, ముకర్రమ్, చాంద్, కుశాల్, నాగభూషణంలు 'ఈద్ ముబారక్' అంటూ శుభాకాంక్షలు తెలిపారు.



బొల్లారం: ముస్లింలకు బక్రీద్ శుభాకాంక్షలు తెలియజేస్తున్న ఎమ్మెల్యే శ్రీ గణేష్



అమీర్‌పేట: సనత్‌నగర్ నిజయోకవర్గంలో ప్రార్థనలు చేస్తున్న ముస్లిం సోదరులు



## ఆదిలాబాద్ ఎమ్మెల్యే పరామర్శ

మాజీ మంత్రి, ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ సోదరుడు మోండా మార్కెట్ అధ్యక్షుడు తలసాని శంకర్ యాదవ్ మృతి వార్త తెలుసుకున్న ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ సోమవారం మారేడ్‌పల్లిలోని రాధికా కాలనీలో శంకర్ యాదవ్ నివాసానికి చేరుకొని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తలసాని , కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సంతాపం, సానుభూతిని తెలిపారు. – మారేడ్‌పల్లి



## 'బండి సంజయ్'కి శుభాకాంక్షలు

కరీంనగర్ పార్లమెంట్ సభ్యుడు ,కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌ని పలువురు బీజేపీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు.చిలకలగూడకు చెందిన నాయకుడు వినయ్‌కుమార్ గుప్త ఆధ్వర్యంలో సోమవారం సికింద్రాబాద్ నియోజకవర్గ నాయకులు బండి సంజయ్ నివాసంలో కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

– సికింద్రాబాద్, జూన్ 17



## అన్నదానం ప్రారంభించిన కార్పొరేటర్

మెట్టుగూడలోని నల్లపోచమ్మ ఆలయంలో జరిగిన పూజా కార్యక్రమాల్లో స్థానిక కార్పొరేటర్ రాసూరి సునీత రమేష్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ సభ్యులు కార్పొరేటర్‌ను శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం నిర్వహించిన మహా అన్నదాన కార్యక్రమంలో అన్నం వడ్డించారు. – అడ్డగుట్ట

# యాదగిరి గౌడ్ మృతి బాధాకరం

### ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్



ఆసుపత్రిలో యాదగిరిగౌడ్ మృతదేహాన్ని సందర్శించిన ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్

బేగంపేట్, జూన్ 17: బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు యాదగిరిగౌడ్ మృతి చాలా బాధాకరమని సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్ విచారం వ్యక్తం చేశారు. బేగంపేట్ డివిజన్ శ్యామ్‌లాల్ బిల్డింగ్‌కు చెందిన యాదగిరిగౌడ్(76) బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు. అతడు కొంత కాలంగా అనారోగ్యంతో బాధ పడుతున్నాడు. బేగంపేట్‌లోని ఓ ప్రైవేటు దవాఖానలో వారం రోజులుగా చికిత్స పొందుతూ సోమవారం ఉదయం మృతి చెందారు. సమాచారం అందుకున్న తలసాని శ్రీనివాస్‌యాదవ్ ఆసుపత్రికి వెళ్లి యాదగిరి గౌడ్ పార్థివదేహాన్ని సందర్శించి నివాళి అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్‌తో పాటు బీఆర్ఎస్ నాయకులు శ్రీహరి, సురేష్‌యాదవ్, సి సత్యనారాయణ, నరేష్ తదితరులు ఉన్నారు.







కుండపోత వాన: అమీర్‌పేట్ డివిజన్‌లో సోమవారం సాయంత్రం కురిసిన భారీ వర్షాలకు గాయత్రీనగర్ నాలా ఉప్పొంగింది. నాలా అడుగు భాగాల్లో పూడికలు పూర్తి స్థాయిలో తొలగించలేదని, పూడికలు తొలగించిన తరువాత మొదటి వర్షానికే నాలా దాటి నీరు ప్రవహించిందని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఈ వర్షాలకు గాయత్రీనగర్ మొత్తం నీట మునిగింది. వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం కలిగింది. ముఖ్యంగా సత్యం థియేటర్, మైత్రీవనం రోడ్డులో వరద నీరు నిలిచిపోవడంతో వాహనదారులు, పాదచారులు తీవ్ర అసౌకర్యానికి గురయ్యారు. – అమీర్‌పేట్, జూన్ 17



## ఎమ్మెల్యే తలసానికి సీనియర్ సిటిజన్ల పరామర్శ

మాజీమంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్‌ను ఎస్ఆర్ నగర్ సీనియర్ సిటిజన్స్ కౌన్సిల్ సభ్యులు పరామర్శించారు. తలసాని శ్రీనివాస్‌యాదవ్ సోదరుడు మోండా కూరగాయల మార్కెట్ సంఘం అధ్యక్షుడు తలసాని శంకర్‌యాదవ్ ఇటీవల మరణించారు. విషయం తెలుసుకున్న సీనియర్ సిటిజన్స్ సోమవారం మారేడ్‌పల్లిలోని ఆయన నివాసానికి చేరుకొని శ్రీనివాస్ యాదవ్‌ను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు. సీనియర్ సిటిజన్ కౌన్సిల్ అధ్యక్షుడు మానిక్‌రావ్ పాటిల్, ముత్తారెడ్డి, శంకర్ పార్థసారథి, కృష్ణారెడ్డి, అరవింద్‌గౌడ్ తదితరులు ఉన్నారు.

– బేగంపేట్ జూన్ 17:

## చెత్త వేస్తే జరిమానా తప్పదు

అంబర్‌పేట, జూన్ 17: నల్లకుంట డివిజన్ రైల్వేబ్రిడ్జి వద్ద ఎవరైనా చెత్త వేస్తే జరిమానా తప్పదని కార్పొరేటర్ వై.అమృత హెచ్చరించారు. డంపింగ్ పాయింట్‌గా మారిన ఆ స్థలంలో చెత్త వేయకుండా చర్యలు తీసుకున్నారు. సోమవారం ఆమె డివిజన్ నాయకులు కె.జె.బాబు, ఎం.బి. కిశోర్‌లతో కలిసి ఆ ప్రాంతాన్ని సందర్శించారు. ఇటీవల ఇక్కడ చెత్త వేయొద్దని ఏర్పాటు చేసిన బ్యానర్‌ను ఎవరో తొలగించారు. దీంతో శాశ్వతంగా బోర్డును ఏర్పాటు చేయించేందుకు చర్యలు తీసుకుంటున్నారు.

వైభవంగా శ్రీవారికి

## చక్రస్నానం



హిమాయత్‌నగర్, జూన్ 17: కలియుగ దైవం వేంకటేశ్వరుడి 19వ వార్షిక బ్రహ్మోత్సవాలు సోమవారం ఘనంగా ముగిసాయి. హిమాయత్‌నగర్‌లోని లిబర్టీ వద్ద గల టీటీడీ శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో స్వామి, అమ్మవార్లకు పల్లకి ఉత్సవంతో పాటు మహాపూర్ణా హుతి, చక్రస్నా నం, పుష్పయాగం, ధ్వజారోహణం కార్యక్రమాలు జరిగాయి. ఈనెల 12న ప్రారంభమైన బ్రహోత్సవాలు ప్రత్యేక పూజలతో ముగిశాయి. కార్యక్రమంలో టీటీడీ ఉపకార్యనిర్వహణ అధికారి ఎం.రమేష్‌బాబు, దాత వైటీవీ శ్రీనాథ్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

## పేరుకుపోయిన వ్యర్థాల తొలగింపు

హిమాయత్‌నగర్, జూన్ 17: బక్రీద్ పండుగ నేపథ్యంలో హిమాయత్‌నగర్ డివిజన్‌లో పేరుకుపోయిన వ్యర్థాలను సోమవారం పారిశుధ్య కార్మికులు తొలగించారు. జీహెచ్ఎంసీ సికింద్రాబాద్ జోనల్ కమిషనర్ రవి కిరణ్, అంబర్‌పేట సర్కిల్–16 ఏఎంహెచ్‌వో హేమలత పర్యవేక్షణలో కింగ్ కోఠి, రాంకోఠి, షేర్‌ఘాట్ ప్రాంతాల్లో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వాహనంలో యుద్ధ ప్రాతిపదికన తొలగింపజేశారు. కార్యక్రమంలో ఎస్ఎస్ తిరుపతినాయక్, ఎస్ఎఫ్ఏలు తదితరులు పాల్గొన్నారు.

## మహంకాళి జాతరకు ఏర్పాట్ల పరిశీలన

బేగంపేట్, జూన్ 17 : సికింద్రాబాద్ ఉజ్జయినీ మహంకాళి అమ్మవారి జాతర జూలై 21 నుంచి రెండు రోజుల పాటు జరుగనున్నాయి. లక్షలాదిగా తరలి వచ్చే భక్తుల సౌకర్యార్థం దేవాలయ పరిసరాల్లో ఏర్పాటు చేయాల్సిన క్యూ లైన్లకు సంబంధించి ఆలయ ఈవో మనోహర్‌రెడ్డితో కలిసి మహంకాళి ఏసీపీ సర్దార్‌సింగ్, ఇన్‌స్పెక్టర్ పరశురామ్, మహంకాళి ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ ఉమాశంకర్‌లు క్షేత్రస్థాయిలో పరిశీలిం చారు. మహిళా భక్తులు, బోనంతో వచ్చే మహిళలు, సాధారణ భక్తుల క్యూ లైన్లు, వీఐపీలు వచ్చే మార్గాలు వంటి ఏర్పాట్లపై ఈవో మనోహర్‌రెడ్డి పోలీసులకు వివరించారు. ఈ మేరకు ఏసీపీ సర్దార్‌సింగ్ ఆధ్వర్యంలో పోలీసులు దేవాలయ పరిరాల్లో జాతర రోజుల్లో భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా చేపట్టాల్సిన బారికేడ్ల నిర్మాణాలపై ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు.



దేవాలయ పరిసరాల్లో క్యూ లైన్ల ఏర్పాట్లను పరిశీలిస్తున్న పోలీసులు

## లోతట్టు ప్రాంతాలను గుర్తించాలి

### కార్పొరేటర్ కొంతం దీపిక



మారేడ్‌పల్లి ఎల్ శంకర్‌నగర్ బస్తీలో సమస్యలు తెలుసుకుంటున్న కార్పొరేటర్ కొంతం దీపిక, జీహెచ్ఎంసీ సిబ్బంది

మారేడ్‌పల్లి, జూన్ 17 :మోండా డివిజన్ మారేడ్‌పల్లిలోని ఎల్ శంకర్‌నగర్ బస్తీలో సోమవారం స్థానిక కార్పొరేటర్ కొంతం దీపిక పర్యటించారు. ఇటీవల కురిసిన వర్షాల కారణంగా బస్తీలోని రోడ్లపై వర్షం నీరు నిలువడంతో...బస్తీ వాసుల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. సమాచారం అందుకున్న కార్పొరేటర్ కొంతం దీపిక జీహెచ్ఎంసీ సిబ్బందితో కలిసి బస్తీలో పర్యటించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రోడ్లపై నిలిచిపోన వర్షం నీరు సాఫీగా వెళ్లే విధంగా చర్యలు చేపట్టాలని సిబ్బందిని ఆదేశించారు.

ఈ సందర్భంగా కార్పొరేటర్ కొంతం దీపిక మాట్లాడుతూ...వర్షా కాలా న్ని దృష్టిలో ఉంచుకొని లోతట్టు ప్రాంతాలను గుర్తించి జీహెచ్ఎంసీ ప్రత్యేక నిధుల నుంచి నూతన పైపులైన్‌ను ఏర్పాటు చేసి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోనున్నట్లు వెల్లడించారు.




బొల్లారం: బోయిన్‌పల్లిలో ముస్లిం సోదరులకు బక్రీద్ శుభాకాంక్షలు తెలియజేస్తున్న బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపన ప్రతాప్

## వేంకటేశ్వరస్వామికి పూజలు

మల్కాజిగిరి, జూన్ 17: అల్వాల్‌లోనిశ్రీ పద్మావతి గోదా సమేత శ్రీ ప్రసన్న వేంకటేశ్వరస్వామి ఆలయం షష్టమ వార్షిక బ్రహ్మోత్సవాలు సోమవారం అంగరంగ వైభవంగా జరిగా యి. శ్రీత్రిదండి చిన్నశ్రీమన్నారాయణ రామనుజ జీయర్ స్వామివారి మంగళాశాసనములతో బాలాజీ టెంపుల ట్రస్ట్ ఆధ్వర్యంలో జరుగుతున్న బ్రహ్మోత్సవాల్లో ఎంపీ ఈటల రాజేందర్ పాల్గొని పూజలు చేశారు

## ప్రభుత్వ భూమి కబ్జాకు యత్నం

మల్కాజిగిరి, జూన్ 17: ప్రభుత్వ భూమిని కబ్జా చేయడానికి కొందరు వ్యక్తులు ప్రయత్నం చేస్తున్నట్లు రజక సంఘం సభ్యులు తహసీల్దార్‌కు ఫిర్యాదు చేశారు. సోమవారం మల్కాజిగిరి మండలం గౌతంనగర్ డివిజన్‌లోని అన్నపూర్ణ సొసైటీలోని ప్రభుత్వ భూమిని గుర్తు తెలియని వ్యక్తులు జేసీబీతో కబ్జాకు యత్రించినట్లు గుర్తించిన మల్కాజిగిరి రజక సంక్షేమ సంఘం సభ్యులు తాసీల్దార్‌తో పాటు మల్కాజిగిరి పోలీసులకు ఫిర్యాదు చేశారు. వెంటనే స్పందించిన తహసీల్దార్ ఆర్ఐని అక్కడికి పంపించి పనులను నిలిపివేయించారు. అయితే అధికారులు వెళ్లిన తర్వాత కబ్జాదారులు మళ్లీ పనులు ప్రారంభించారని, వివరాలు అడిగితే దౌర్జనం చేస్తున్నారని రజక సంఘం నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా రజకులకు కేటాయించిన స్థలాన్ని కబ్జా కాకుండా అధికారు కాపాడాలని, కబ్జాకు యత్నిస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.


**PUBLIC NOTICE**

General Public are hereby informed that one of my clients, is intending to purchase the entire property comprising of the building constructed on Plot No.13/GF/FF on Plot No.13, admeasuring 357 Sq.yds in Survey No.25 of Chandulal Bowli in the layout of R&D Defence Co-operative Housing Building Society Ltd., Secunderabad Cantonment from its owner Smt. Usha Sarangan D/o Late Sri T. Sampath. The said Smt. Usha Sarangan has offered to sell and convey the entire aforesaid property to my client, who has agreed to purchase the same and also paid considerable amount as advance sale consideration to the said Smt. Usha Sarangan.

General Public are hereby informed that any person/s, or institution /s having any claims of any nature in respect of the said property or any objections of any manner for the said proposed transaction, within 7 days from the date of the publication of this notice, failing which my client will pay the balance sale consideration and shall proceed with the transaction by getting the sale deed executed and registered in his favour or in favour of his nominees. Any claims / objections thereafter shall not be entertained and shall be deemed to have been waived.

Secunderabad,
Dt: 16.06.2024

B. SAIRAMAKRISHNA
Advocate
No.9, Second Floor, Srinath Commercial Complex, S.D.Road, Secunderabad.
Mobile No.9849330409